సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | బుధవారం 10 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 254
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

- దేశ అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా
- కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు
- దేశం విడిచేందుకు సిద్ధమైన ప్రధాని ఓలి!
- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం
- మాజీప్రధాని ఇంటికి నిప్పు.. ఆయన భార్య సజీవ దహనం



ఖాట్మండ్,సెప్టెంబర్ 9(సాక్ష్యం): నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు మిగతా 3 లో..

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ
గవర్నర్ అనుమతికోరే అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్9(సాక్ష్యం): ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో 2 లో

## భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలని ప్రధాని సూచన

సిడ్నీ,సెప్టెంబర్9(సాక్ష్యం): భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో 2 లో

## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల

ఖమ్మం,సెప్టెంబర్ 9(సాక్ష్యం): మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని ఆ పార్టీ కేంద్ర కమిటీ-సభ్యులు ఎన్నుకున్నట్లు- సమాచారం. ఈ మేరకు మావోయిస్టు 2 లో

## గూప్-1పై తీర్పు చెంపపెట్టు

- నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి
- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

2 లో

**ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బీఎస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. దీనితో భారత 17వ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఎన్‌డీఏ అభ్యర్థిగా నిలబడిన ఆయనకు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరపున పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీనితో 152 ఓట్ల మెజారిటీతో రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ఎలక్టోరల్ కాలేజ్ లో మొత్తం 781 మంది సభ్యులు ఉండగా, అందులో 752 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 15 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. వాస్తవానికి ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక కావాలంటే 377 ఓట్లు సాధించాలి. అయితే అధికార ఎన్‌డీఏ కూటమి తరపున పోటీ చేసిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. ఇండియా కూటమి తరపున పోటీ చేసిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై రాధాకృష్ణన్ సునాయాసంగా (152 ఓట్ల భారీ మెజారిటీ) గెలిచారు.**

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు
- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్9(సాక్ష్యం): ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. మిగతా 2 లో..

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్- బందరు పోర్టు రహదారికి కొత్త హంగులు

12 వరుసల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు


కేంద్రం ముందు సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్ రెడ్డి సమావేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్9(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు మిగతా 3 లో..

# సర్కారుకు ఎదురుదెబ్బ

- గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత
- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్9(సాక్ష్యం): గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ పక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ మిగతా 3 లో..






# సంపాదకీయం

## స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీధుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ, సెప్టెంబర్9(సాక్ష్యం): ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

# గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు


- నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి
- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్9(సాక్ష్యం): గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు- అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యూషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇ-ూ పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ-జీపీఎస్సీ తనకు నోటీ-సులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఏ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు.



వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ ప్రక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి. భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు. కాగామంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగాప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ-పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు- వేసే వెసులుబాటు- ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.

# మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అధికారిక నియామక లేఖ విడుదల చేసినట్లు- ప్రచారం జరిగినా, ఆ లేఖ వెలుగులోకి రాలేదు. అయితే ఈ నియామక విషయం మంగళవారం ప్రచారంలోకి వచ్చింది. మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావోయిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ... సంజీవ్, చేతన్, రామన్న, దేవ్‌జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్‌జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్‌యూ అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా,బెయిల్‌పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్‌ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు. దళంలోకి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులు ఆయన్ని కలవాలని ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు. అయన కూడా స్వగ్రామానికి రావడానికి, బంధువులకు కలవడానికి ప్రయత్నించలేదు. దళంలో చేరిన తిరుపతి మొదట మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా కార్యదర్శిగా సంజీవ్ పేరుతో పనిచేశారు. తదుపరి రాష్ట్ర కమిటీ- సభ్యునిగా చేతన్ పేరుతో, అంతరం మిల్ట్రీ కమిషన్ సభ్యునిగా రామన్న పేరుతో పనిచేశారు. అనంతరం సెంట్రల్ కమిటీ- సభ్యునిగా, పోలిట్ బ్యూరో మెంబర్గా దేవ్‌జీ పేరుతో చిరకాలంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం తాజాగా తిరుపతి అలియాస్ దేవజీని నియమించినట్లు- జోరుగా ప్రచారం జరుగుతున్నది.

# భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు- పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా ఆల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై ఆల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ- గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

# ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్‌ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓలను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్‌ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది. నపై పెట్టిన ఫార్ములా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా- ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు- ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం



నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి



పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కీలకాంసాలపై చర్చించారు. రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తైందని తెలిపారు. ఇక పనుల ప్రారంభానికి ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. రావిర్యాల-ఆమన్‌గల్-మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా నిర్మించాలని నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించుకున్నారు. మన్ననూర్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని జాతీయ రహదారిగా మంజూరు చేయాలని విన్నవించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. అంతకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. భారీ వర్షాలతో నష్టపోయిన తెలంగాణను ఆదుకోవాలని కోరారు. నష్టానికి సంబంధించిన నివేదికను ఆమెకు అందజేశారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందజేయాలని రిక్వెస్ట్ చేశారు. ఆ తర్వాత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కూడా సమావేశమయ్యారు. ఈ పర్యటన టైంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ ఉన్నారు.

## సర్కారుకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు.

## సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9(సాక్షి): బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె.పొన్నుస్వామి-జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత భాజపాను స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ- చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. ఆయన కాలేజీ సమయంలో టేబుల్ - టెన్నిస్ ఛాంపియన్. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074
ఫోన్ నం-040-49501072 మొబైల్: 7625079163 ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

### డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ |
|---|---|---|---|---|
| 1 | **1. రుణగ్రహీత: శ్రీ. తోట కార్తీక్** తండ్రి శ్రీ తోట వీరేశం సర్వే నం.456, 457, ప్రగతి సంక్షేమ సంఘం, ఫరూఖ్‌నగర్, బూర్గుల్, రంగారెడ్డి, తెలంగాణ - 509202. **2. సహ-రుణగ్రహీత: శ్రీమతి. గంధమాల శ్రీలత** భర్త శ్రీ తోట కార్తీక్ సర్వే నం. 456,457, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ, ఫరూఖ్ నగర్, బర్గుల్, రంగారెడ్డి, తెలంగాణ - 509202. | రూ.44,48,898/- (రూపాయలు నలభై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది మాత్రమే) 02-09-2025 నాటికి | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దమ్మాయిగూడ మునిసిపాలిటీ కింద, కీసర మండలం, దమ్మాయిగూడ H/O నాగరం గ్రామంలో, సర్వే నెం.417 పార్ట్‌లో, వార్డు నెం.2, ప్లాట్ నెం.3 & 4లో "రిషబ్ రెసిడెన్సీ" ఫ్లాట్ నెం.G-2, (డోర్ నెం.8-618G-2), (PTIN నెం.1226204501) డబుల్ బెడ్ రూమ్ 1239 చదరపు అడుగుల విస్తీర్ణం, ఇందులో సాధారణ ప్రాంతాలు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్, వీటితో పాటు మొత్తం భూమి 622 చదరపు గజాలలో 49 చదరపు గజాలు లేదా 40.96 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమిలో విభజించబడని వాటా మరియు **దీని సరిహద్దులు: భూమి సరిహద్దులు: తూర్పు**: 30'వెడల్పు రోడ్డు, పశ్చిమం: కాప్రా గ్రామ సరిహద్దు, ఉత్తరం: ప్లాట్ నెం.2 దక్షిణం: ప్లాట్ నెం.5, **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: 4'అడుగుల వెడల్పు గల కారిడార్, ఉత్తరం: లిఫ్ట్ & స్టెయిర్ కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై | 29-08-2025 |
| 2 | **రుణగ్రహీత: శ్రీ మంక ముతక వేమనారాయణ,** తండ్రి లేట్ ఎం. నారాయణ ఇంటి నెం.10-2-551, 1వ అంతస్తు, హెచ్‌ఎంసి ఎస్‌ఆర్‌టి 48, ఆసిఫ్ నగర్, హుమాయున్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038 | రూ.36,15,201/-/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల పదిహేను వేలు రెండు వందల ఒక్కటి మాత్రమే) 02-09-2025 నాటికి | జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా మేడ్చల్ -మల్కాజ్‌గిరి, షామీర్‌పేట్ గ్రామం గ్రామపంచాయతీ, మండలం & ఉపజిల్లా: షామిర్‌పేట, బృందావన్ కాలనీలో ప్లాట్ నెం.16లో సాయిదీశ అపార్ట్‌మెంట్స్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202, సర్వే నం. 1230 పార్ట్‌లోని 1000 SFT సూపర్ బిల్ట్ అప్ ఏరియాతో, 21.0 చదరపు గజాల (916 చదరపు గజాలలోని) విస్తీర్ణంలో విభజించబడని భూమి వాటాతో బేరింగ్ డోర్ నెం.5- 12/AP/202 (అసెస్‌మెంట్ నెం.1234) యొక్క యావత్తు మరియు దీని సరిహద్దులు. మొత్తం భూమికి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.65 పశ్చిమం: 40'-00" వెడల్పు రోడ్డు ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు దక్షిణం: ప్లాట్ నెం.17 ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.201 పశ్చిమం: మెట్లు మరియు ఫ్లాట్ నెం.203 ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: 6' కారిడార్ | 29-08-2025 |

***పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేదీ: 10-09-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

## నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు. భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహాల్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

మరోవైపు ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి.



### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎస్ ఆర్ నగర్ బ్రాంచ్** దరఖాస్తుదారు శ్రీ. **సారంగి శ్రీనయ్యకు** గృహ రుణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నారని మరియు దరఖాస్తుదారుడు నల్గొండ జిల్లా కొండమల్లపల్లి గ్రామం & మండలంలో ఉన్న సర్వే నెం. 94లో 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నంబర్ 6-235 **సరిహద్దుగా ఉత్తరం:** మొహమ్మద్ మైనోద్దీన్ ఖాన్ బహిరంగ స్థలం, **దక్షిణం:** మొహమ్మద్ మైనోద్దీన్ ఖాన్ బహిరంగ స్థలం, **తూర్పు:** సి.హెచ్.లక్ష్మణాచారి బహిరంగ స్థలం & పశ్చిమం: 18' విశాలమైన అంతర్గత రోడ్డు, తనఖా పెట్టాలనుకుంటున్నారని, ఎస్ఆర్ఓ దేవరకొండలో నమోదు చేయబడ్డ లింక్ ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్లు.3891/2001 తేదీ.13/06/2001 మరియు 2728/1983 తేదీ.26/09/1983, సంబంధించిన తప్పిపోయింది/ పోయింది మరియు కనిపించడం లేదని సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము, ఎవరైనా వ్యక్తి / హక్కుదారులు దానిని స్వాధీనం చేసుకుంటే, 7 రోజుల్లోపు మాకు తిరిగి ఇవ్వవచ్చు, అలా చేయకపోతే, ఆస్తి భారం లేకుండా ఉందని మరియు దానికి సంబంధించి నా క్లయింట్‌పై తనఖాదారుగా మరియు వెరిటాస్ ఫైనాన్స్‌గా ఉన్న ఏదైనా క్లెయిమ్ నుండి విముక్తి పొందిందని తనఖాదారుగా పరిమితం చేయబడిన ఆస్తి శూన్యమైనది మరియు అసమర్థమైనది, లేకుంటే ఆ ఆస్తిలో ఏ వ్యక్తికి ఎటువంటి క్లెయిమ్, ఆసక్తి లేదా డిమాండ్ లేదని భావించబడుతుంది.

**బి. నాగేందర్ రావు,** B.Sc., DPM.,LLB
**అడ్వొకేట్ & నోటరీ**
**ఆఫీస్: 128/సి, ఎస్.ఆర్. నగర్ కాలనీ**
**హైదరాబాద్ - 500 038,**
**మొబైల్ : 9391011961**

### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు **1. శ్రీ విజయ్ కుమార్ తాండ్లే** తండ్రి **శ్రీ తాండ్లే మారుతి రావు** మరియు **2. శ్రీమతి లతా బాయి తాండ్లే అలియాస్ లత తాండ్లే భర్త శ్రీ విజయ్‌కుమార్** ఎస్ఆర్ఓ హైదరాబాద్ (ఆర్ఓ) వద్ద క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి **శ్రీమతి జిల్ సుశీల భర్త డా. జె. బి. నరసింహా రావు** ద్వారా **శ్రీమతి సుధా ఓంకార్ భర్త డా. జె.కె. ఓంకార్** తరపున అమలు చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) **డాక్యుమెంట్ నం. 865/1976, తేదీ: 26-05-1976** ను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న పత్రాలు ఎవరికైనా దొరికితే క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగిం చవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి **7 (ఏడు) రోజులలోపు** కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, అలా చేయకపోతే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు మరియు నా క్లయింట్ ముందుకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

హైదరాబాద్‌లోని కాచిగూడ స్టేషన్ రోడ్, బాగ్ లింగంపల్లి వద్ద **200 చ.గజాలలోని** ఇంటి జిహెచ్‌ఎంసి నం. 3-2-5/1/4 (పిటిన్ నం. 1090301486), 3-2-5/1/5 (పిటిన్ నం. 1090302108 మరియు 3-2-5/1/5ఏ (పిటిన్ నం. 1090301487), (పాత నం. 3-2-5/2) యొక్క గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు. **సరిహద్దుగా: ఉత్తరం:** శ్రీమతి పుష్పవతి దీక్షిత్ యొక్క ప్లాట్ **దక్షిణం:** ఎస్. మైసయ్య యొక్క ఇల్లు, **తూర్పు:** ఎస్ మైసయ్య ఇల్ల మరియు 8' లేన్, **పడమర:** ప్రస్తుతమున్న 30' వైడ్ రోడ్.

**సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్-500016.**
**ఫోన్: 09440067560**

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నం.01, తార్నాక, హైదరాబాద్-500017 టెలి: 040-27005553
web: www.canfinhomes.com CIN No : L85110KA1987PLC008699 e-mail: taranaka@canfinhomes.com Ph : 7625079156

### డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ / డిమాండ్ నోటీసు తేదీ |
|---|---|---|---|---|
| 1 | **1.శ్రీమతి ఎర్లపల్లి పుష్పలత్** భర్త ఎర్లపల్లి ప్రభాకర్ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నం.9135, జనప్రియ మహా నగర్, బాలాపూర్ x రోడ్, నల్, మీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500097 M-7396299138 **2. శ్రీ. ఎర్లపల్లి ప్రభాకర్** తండ్రి ఎర్లపల్లి రాములు (సహ దరఖాస్తుదారు) ఫ్లాట్ నెం.9135, జనప్రియ మహా నగర్, బాలాపూర్ ఎక్స్ రోడ్, నల్, మీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500097 M-9346711318 3. **శ్రీ మహమ్మద్ రహీం** తండ్రి మహమ్మద్ హసన్ (హామీదారు) ఇం.నం. 16-7-799/ఎ, మూసా నగర్, సైదాబాద్, హైదరాబాద్, | **మొత్తం బకాయిలు: రూ.10,85,195/- (రూపాయలు పది లక్షల ఎనభై ఐదు వేలు నూట తొంభై ఐదు మాత్రమే)** | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మునిసిపాలిటీ కింద, బాలాపూర్ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం), మీర్‌పేట్ గ్రామంలో ఉంది, లెనిన్ నగర్ పక్కన, సర్వే నం.105, 106, 115, 116, 117, 118, 120, 121, 123 మరియు 124, విస్తీర్ణం 12.62 చదరపు గజాలు లేదా 10.57 చదరపు మీటర్లకు సమానమైన R.C.C విభజించబడని భూమి. ఎక. 8-03 గుంటలు, "జనప్రియ మహానగర్" లోని బ్లాక్ నెం.5 లోని సెకండ్ ఫ్లోర్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 5222 ఇంటి నెం.20-5-222 (అసెస్‌మెంట్ నెం.1195010736) లోని 545 చదరపు అడుగుల సూపర్ బిల్ట్ అప్ ఏరియా యొక్క యావత్తు మరియు సరిహద్దులు: - **ఫ్లాట్:** ఉత్తరం: ఫ్లాట్ నం.5221, దక్షిణం: ఫ్లాట్ నం.5223, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: మెట్ల దారి. **భూమి:** ఉత్తరం: బ్లాక్ నం. 4 & 5 మధ్య ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం బ్లాక్ నం.5 & 6 మధ్య, తూర్పు: రోడ్డు, పశ్చిమం: బ్లాక్ నం.5 & 1 మధ్య ఖాళీ స్థలం | 04/09/2025 ------- 29/08/2025 |
| 2 | 1. **శ్రీ షేక్ అబ్బాస్** తండ్రి షేక్ అఫ్జల్ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.103, 5వ బ్లాక్, ఫోర్ట్ వ్యూ అపాయింట్‌మెంట్స్, హైదర్‌షాకోట్, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణ-550 005. M-9573478618 **2. శ్రీమతి బర్రా బేగం** భర్త షేక్ అబ్బాస్ (సహ దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.103, 5వ బ్లాక్, ఫోర్ట్ వ్యూ అపాయింట్‌మెంట్స్, హైదర్‌షాకోట్, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణ, 550005. M-9392799774 | **మొత్తం బకాయిలు: రూ. 24,39,131/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల ఒక వంద ముప్పై ఒకటి మాత్రమే)** | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, హైదర్‌షాకోట్ గ్రామం మరియు G.P. వద్ద సర్వే నెం.42/1లోని "ఫోర్ట్ వ్యూ" లోని మూడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.5, 1271 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్‌తో సహా 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సూట్ ఫ్లోర్‌లో, విభజించబడని భూమి వాటా 70.00 చదరపు గజాల విస్తీర్ణంలో (9559 చదరపు గజాలులేదా A.C.01-39 Gtsలో) మరియు **సరిహద్దులు:** - ఫ్లాట్: ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం. 304, దక్షిణం: ఓపెన్ టు స్కై/ లిఫ్ట్ & స్టెయిర్స్, తూర్పు: 6'.6" వెడల్పు కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై, **భూమి:** ఉత్తరం: మూసీ నది, **దక్షిణం:** సర్వే నం.42/3లోని భూమి, **తూర్పు:** పొరుగువారి భూమి, **పశ్చిమం:** 20'వెడల్పు కామన్ రోడ్ | 04/09/2025 ------- 29/08/2025 |
| 3 | 1. **శ్రీమతి నాగలక్ష్మి కటివరపు** D/o కాటివరపు కాళిదాస్ (దరఖాస్తుదారు), ఎఫ్ నం. 504, సాయి టవర్స్, నరసింహ నగర్ కాలనీ, నల్, మల్లాపూర్ కాప్రా, హైదరాబాద్, తెలంగాణ-500076 M-7396102527 2. **శ్రీ కాటివరపు కాళిదాస్** తండ్రి రాఘవయ్య కె (సహ దరఖాస్తుదారు), ఎఫ్ నం. 504, సాయి టవర్స్, నరసింహ నగర్ కాలనీ, నల్, మల్లాపూర్ కాప్రా, హైదరాబాద్, తెలంగాణ-500076. M-9908880846 | **మొత్తం బకాయిలు: రూ. 29,57,848/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే)** | తెలంగాణ రాష్ట్రం, పూర్వ రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా సర్కిల్, GHMC పరిధిలోని మల్లాపూర్ వద్ద "శ్రీ తిరుమల మిలీనియం" లోని రెండవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.203, సర్వే నెం.159/1 (భాగం) లోని భూమిలో, సాధారణ ప్రాంతాలు మరియు ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా 1107 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా, 4000 చదరపు గజాలలో 44.30 చదరపు మీటర్లకు సమానమైన 53.00 చదరపు గజాల విభజించబడని భూమి, (ఇది మొత్తం 4961.00 చదరపు గజాల విస్తీర్ణంలో 4147.4 చదరపు మీటర్లకు సమానం) ఉంది మరియు సరిహద్దులు:- **ఫ్లాట్:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై **భూమి:** ఉత్తరం: సర్వే నం.160, దక్షిణం: 100'-00" వెడల్పు రోడ్డు (లోపలి రోడ్డు), తూర్పు: సర్వే నం.159/2, పశ్చిమం : సర్వే నం.159/1 పార్ట్‌లో భూమి | 04/09/2025 ------- 29/08/2025 |
| 4 | 1. **శ్రీ వడ్డే ప్రశాంత్** తండ్రి వడ్డె రాజు (దరఖాస్తుదారు) ఇం.నం.:4-59, వైభవ్, కాలనీ, జోడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ-500055. M-9652953792 **2.శ్రీమతి వడ్డే స్నేహ** భర్త వడ్డే ప్రశాంత్ (సహ దరఖాస్తుదారు), ఇం.నం.: 4-59, వైభవ్ కాలనీ, జోడిమెట్ల,హైదరాబాద్, తెలంగాణ, 500055. M-9652927653 | **మొత్తం బకాయిలు: రూ. 21,90,082/- (రూపాయలు ఇరవై ఒక లక్షల తొంభై వేల ఎనభై రెండు మాత్రమే)** | తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, వెంకటపూర్ గ్రామ పంచాయతీ మండలం, కొర్రెముల గ్రామంలో సర్వే నెం. 795, 796, 797, 798, 799, 800/1 మరియు 813లోని సర్వే నెం. 795, 796, 797, 798, 799, 800/1 మరియు 813లోని మొత్తం 492 చదరపు గజాలలో శ్రీనివాస్ హైట్స్ మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.102, సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా 843 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 28.19 చదరపు గజాలు లేదా 23.56 చదరపు మీటర్ల భూమిలో విభజించబడని వాటా భూమితో సహా సరిహద్దులు:- ఫ్లాట్: ఉత్తరం: 3-0 వెడల్పు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: 3-0 వెడల్పు కారిడార్ మరియు ఓపెన్ టు స్కై. భూమి: ఉత్తరం: 25 వెడల్పు రోడ్డు & పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం.38 భాగం, తూర్పు: 30 వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.4 & పొరుగువారి భూమి | 04/09/2025 ------- 29/08/2025 |
| 5 | 1. **శ్రీ ధరావత్ విజయ్ కుమార్** తండ్రి మహేంధర్ డి (దరఖాస్తుదారు) ఇం.నం. 2-2-129/11/21/c, కొత్త విజయపురి కాలనీ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500039. M-9908324860 **2.శ్రీమతి జోతోతు శ్రీదేవి** భర్త ధరావత్ విజయ్ కుమార్ (సహ దరఖాస్తుదారు), H No 2-2-129/11/21/c, న్యూ విజయపురి కాలనీ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500039. M-9908324860 | **మొత్తం బకాయిలు: రూ. 6,33,384/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే)** | తెలంగాణాలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపాలిటీ, మేడిపల్లి గ్రామంలో సర్వే నెం. 67, 70, 71, 72, 76 & 86 లోని నివాస ప్లాట్ నెం.172 దక్షిణ భాగం (మధ్య భాగం), 145 చదరపు గజాలు లేదా 121.23 చదరపు మీటర్ల విస్తీర్ణం మరియు దీని సరిహద్దులు:- ఉత్తరం: ప్లాట్ నెం.172 ఉత్తర భాగం, దక్షిణం: 30' వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.172 దక్షిణ భాగం (తూర్పు భాగం), పశ్చిమం: ప్లాట్ నెం.172 దక్షిణ భాగం (పశ్చిమ భాగం) | 04/09/2025 ------- 29/08/2025 |
| 6 | 1. **శ్రీ ముదావత్ పాండు** తండ్రి ముదావత్ ఘన్సీరామ్ (దరఖాస్తుదారు) ఇం.నం. 18-2-197/23,, రవీంద్ర నాయక్ నగర్, జంగమెట్ చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500053. M-7036458858 **2.శ్రీమతి కవిత** భర్త ఎం పాండు (సహ దరఖాస్తుదారు) ఇం.నం. 18-2-197/23,, రవీంద్ర నాయక్ నగర్, జంగమెట్ చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ, 500053. | **మొత్తం బకాయిలు: రూ. 60,34,523/- (రూపాయలు అరవై లక్షల ముప్పై నాలుగు వేల ఐదు వందల ఇరవై మూడు మాత్రమే)** | తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం, (పూర్వపు సరూర్‌నగర్ మండలం), బడంగ్‌పేట్ నగరపంచాయతీ, మల్లాపూర్ గ్రామంలో సర్వే నెం. 63/AA, 72/EE, 62/AA, ప్లాట్ నెం.129లో విస్తీర్ణం: 150 చదరపు గజాలు లేదా 125.41 చదరపు మీటర్లు, గ్రౌండ్ ఫ్లోర్‌ను కలిగి 854.55 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన R.C.C., ఉన్న నివాస స్థలం అంతా, మరియు సరిహద్దు:- ఉత్తరం: ప్లాట్ నెం.130, దక్షిణం: ప్లాట్ నెం.128, తూర్పు: ప్లాట్ నెం.105, పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు | 04/09/2025 ------- 29/08/2025 |

***పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేదీ: 09-09-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం

చిట్యాల సెప్టెంబర్ 9(సాక్ష్యం):
చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మోటివేషనల్ వక్త గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పట్టుదల క్రమశిక్షణ ఉన్నత లక్ష్యాలను సాధించే ధైర్యం కలిగేలా ప్రేరేపించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు




రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని అన్నారు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కాపర్తి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి,చిట్యాల ప్రధానోపాధ్యాయులు బి సుశీల,ఉపాధ్యాయులు చిలకరాజ శ్రీనివాస్,ఇందిరా,కవిత ప్రసన్న,మంజుల,సాదిక్,తిరుమల, గంటా శ్రీనివాస్,బాలకృష్ణ, అష్రఫ్ అలీ,చంద్రశేఖర్,రేగుల గడ్డ నరసింహా గౌడ్,పంతంగి కరుణాకర్ గౌడ్,పొన్నం లక్ష్మయ్య గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో పడి చనిపోయిన పున్న సాంబయ్య కూతురు నిత్యను ఆదుకోవాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 09 (సాక్ష్యం న్యూస్)



ఈ నెల సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం రోజు నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ఆగామోత్కూరు గ్రామానికి చెందిన చెందిన తండ్రి పున్న సాంబయ్య, కుమారుడు శివమణిలు వినాయక నిమజ్జనం సందర్భంగా వేములపల్లి మండలం కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాతు పడి ఇద్దరు మరణించడం జరిగిందని.ఆమె కుమార్తె నిత్యను ఆదుకోవాలని సచివాలయంలోని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ప్రస్తుతం నిత్య బీసీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుకున్నది చిన్నప్పుడే ఆ అమ్మాయి తల్లి మరణించడం,ప్రస్తుతం తండ్రి, అన్న చనిపోవడం చాలా బాధాకరం అని ఆమె భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆమెను ఆదుకోవాలని లింగం గౌడ్ కోరారు.ఆయనవెంట గోదా రవీందర్, భూపతి నరేశ్ గౌడ్ ఉన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 09( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపాలిటీలో దాదాపు 40 వేలమంది జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత






బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ మరియు పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణ ఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేపించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు. వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్థత ప్రభుత్వం ఈ నాయకుడు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారిని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీరు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

### అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సెప్టెంబర్ 10 సందర్భంగా...

# ఉన్నది ఒకటే జీవితం బతికి సాధిద్దాం

హైదరాబాద్,సెప్టెంబర్9(సాక్ష్యం):
పావన నవజీవన బృందావన నిర్మాతలు రేపటి యుగానికి దూతలు విద్యార్థులు అన్నారు మహాకవి శ్రీశ్రీ. ఒక దేశం యొక్క పురోభివృద్ధి అందులోని విద్యార్థుల మేధాశక్తి అద్భుత ప్రతిభా పాట వాళ్ల మీద ఆధారపడి ఉంటుంది అందుకే అణుశక్తి కన్నా మిన్నది విద్యార్థి శక్తి అంటారు. కానీ అలాంటి విద్యార్థులు,



నేటి తరం విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకి బెదిరిపోయి కుంగుబాటుకు, డిప్రెషన్కు లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించినా అందులోనే. అలాంటి జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకుంటే? మన కథ అక్కడితోనే పరిసమాప్తమవుతుంది!
ఏదో సాధించాలనే తపన.. ఏమీ సాధించలేదేనన్న నిరాశ.. ఇంకేమీ సాధించలేమోనన్న నిస్పృహ.. ఇలాంటి స్థితిలోనే ఎంతోమంది నిండు జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు.చిన్న చిన్న సమస్యలకే కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం?
ఓడిపోవడం తప్పు కాదు విజయానికి అది ఓ మెట్టు మాత్రమే కానీ మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు ఆర్థిక వ్యక్తిగత మానసిక ఇలా ఎన్నెన్నో కారణాలతో తనువు చాలిస్తున్నారు అయితే బతికి సాధించుకోవాలని ఆత్మహత్యతో ఏ ప్రయోజనం లేకపోగా మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుంది.ఎవరు కష్టాలకు మినహాయింపు కాదు ఎవరిని సవాళ్లు వదిలిపెట్టవు ఒక్కరి బిక్కిరి అయ్యే క్షణాలు వాయిదాల వారి పంపకం ఈ జీవితం. ఓడినా సరే బతికి తీరాలి. అందుకే సి నారాయణ రెడ్డి గారు ఏమని చెబుతారు అంటే... జగమంతా దగా చేసిన చివురంత ఆశను చూడు.. గోరంత దీపం కొండంత వెలుగు... చివురంత ఆశ జగమంత వెలుగు.ఇటీవల కాలంలో మన దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోవడం అనేది అందరిని కూడా విస్మయానికి గురిచేస్తుంది. అందుకే ఆత్మహత్య చేసుకునే వారి ఆలోచనల మార్చడానికి సహాయ సహకారాలు అందించడానికి ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10 రోజున ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2003 వ సంవత్సరం సెప్టెంబర్ 10 నుండి ఈ అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం గా జరుపుకోవాలని మొదలుపెట్టారు. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%), ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ (ఐఏస్పీ), మరియు అనేక స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ సంవత్సరం ఆత్మహత్యల నివారణ దినోత్సవం యొక్క థీమ్"ఆత్మహత్యలపై ఉన్న ఆలోచనలను మార్చడం"(%జష్ఠుఅస్త్రఅస్త్ర్ ష్ట్రవ ఋతీతీష్ఆజవ శీఅ ాబఱఎఱసవ%) . ఈ థీమ్ యొక్క ప్రధాన లక్ష్యం ఆత్మహత్య గురించి ఉన్న పాత ప్రతికూల భావనలను తొలగించి సానుకూల మరియు ఓపెన్గా మాట్లాడటంలను ప్రోత్సహించడం. చాలామంది విద్యార్థులలో ఆత్మహత్య ఆలోచనలు కలగడానికి ప్రధాన కారణాలు విద్యాపరమైన ఒత్తిడి, పరీక్షలలో మార్కులు, కుటుంబ అంచనాలు, తోటివారి ఒత్తిడి, ప్రేమ వైఫల్యాలు, మరియు సామాజిక పోలికలు. ఈ ఆలోచనలు తరచుగా నిస్సహాయత, ఒంటరితనం, మరియు భవిష్యత్తుపై నిరాశావాదం వంటి భావాల నుండి పుడతాయి.భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు చాలా క్లిష్టమైనవి. వాటిలో ముఖ్యమైనవి ఇక్కడ ఇవ్వబడ్డాయి.

**అకడమిక్ ఒత్తిడి మరియు పరీక్షల వైఫల్యం**

విద్యార్థుల ఆత్మహత్యలకు ఇది అత్యంత ప్రధాన కారణం. ముఖ్యంగా పోటీ పరీక్షలలో (%జీజుఱ, చీజుజు, ఖూాజ%) వైఫల్యం, తక్కువ మార్కులు రావడం, మరియు తల్లిదండ్రుల, సమాజం యొక్క అధిక అంచనాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. ఈ ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది విద్యార్థులు తమ జీవితాలను ముగించుకుంటున్నారు.

**కుటుంబ సమస్యలు**

కుటుంబంలో నెలకొన్న కలహాలు, ఆర్థిక సమస్యలు, మరియు తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులను అర్థం చేసుకోకపోవడం వంటివి కూడా ఆత్మహత్యలకు దారితీస్తాయి. పిల్లల చదువు, భవిష్యత్తుపై తల్లిదండ్రులు చూపించే ఒత్తిడి కూడా ఒక ముఖ్యమైన కారణం.

**ప్రేమ వ్యవహారాలు**

ప్రేమలో వైఫల్యం, తిరస్కరణ లేదా ఇతర సంబంధిత సమస్యలు యువ విద్యార్థులలో మానసిక ఆందోళనను పెంచుతాయి, ఇది కొన్నిసార్లు ఆత్మహత్యలకు దారితీస్తుంది.

**మానసిక ఆరోగ్య సమస్యలు**

డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఆత్మహత్యలకు కారణమవుతాయి. చాలామంది విద్యార్థులు ఈ సమస్యలను బయటకు చెప్పడానికి భయపడుతుంటారు, లేదా వారికి సరైన కౌన్సెలింగ్ అందుబాటులో ఉండదు.

**ఇతర కారణాలు**

ర్యాగింగ్, లైంగిక వేధింపులు, సామాజిక వివక్ష, మరియు ఆర్థిక ఇబ్బందులు వంటివి కూడా ఆత్మహత్యలకు కారణాలుగా నిలుస్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (%చీజ-ది%) నివేదికల ప్రకారం, భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యల సంఖ్య క్రమంగా పెరుగుతోంది, ముఖ్యంగా మహారాష్ట్ర, తమిళనాడు, మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది.ఈ ఆలోచనలు కేవలం ఒక తాత్కాలికం మాత్రమేనని మరియు సమస్యలకు శాశ్వత పరిష్కారం కాదని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**ఆత్మహత్య తర్వాత కుటుంబ సభ్యుల పరిస్థితి**

దురదృష్టవశాత్తు, విద్యార్థుల ఆత్మహత్యల వల్ల కుటుంబ సభ్యులపై విపరీతమైన వత్తిడి బాధ ఉంటాయి.

తీవ్రమైన మానసిక ఆవేదన మరియుదుఃఖం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నప్పుడు, కుటుంబ సభ్యులు తీవ్రమైన దుఃఖం, షాక్ మరియు నమ్మలేని స్థితికి లోనవుతారు. ఎందుకంటే ఇది అనూహ్యమైన, వారు ఊహించలేని సంఘటన. ఈ దుఃఖం శోకం, ఆందోళన మరియు నిస్సహాయతకు దారితీస్తుంది.

**అపరాధ భావం మరియు పశ్చాత్తాపం:** తల్లిదండ్రులు, తోబుట్టువులు మరియు ఇతర కుటుంబ సభ్యులు తరచుగా తమను తాము నిందించుకుంటారు. తమ ప్రియమైనవారి ఆవేదనను గుర్తించలేకపోయామని, లేదా ఆత్మహత్యను నిరోధించడానికి ఏదైనా చేయలేకపోయామని భావిస్తారు. ఈ అపరాధ భావం చాలా బాధాకరంగా ఉంటుంది.
మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై ప్రభావం: ఈ సంఘటనల వల్ల కుటుంబ సభ్యులు నిద్రలేమి, ఆకలి లేకపోవడం, తీవ్రమైన ఒత్తిడి మరియు కుంగుబాటు వంటి వాటికి గురవుతారు. దీనివల్ల వారి శారీరక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.
సామాజిక మరియు ఆర్థిక ప్రభావాలు: విద్యార్థి చనిపోయిన తర్వాత, కుటుంబం సామాజికంగా ఒంటరితనాన్ని అనుభవిస్తుంది. సమాజం వారిని ఎలా చూస్తుందో అని భయపడతారు. అంతేకాకుండా, విద్యార్థి చదువు కోసం పెట్టిన ఆర్థిక పెట్టుబడులు మరియు భవిష్యత్తు ప్రణాళికలు అన్నీ అస్తవ్యస్తమవుతాయి.

ఆత్మహత్య ఆలోచనలను అధిగమించడానికి లేదా నియంత్రించడానికి సైకాలజిస్టుల నుండి కొన్ని సూచనలు

ఓపెన్ గా మాట్లాడండి : మీరు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మీ యొక్క భావాల గురించి నమ్మకమైన వారితో ఓపెన్ గా మాట్లాడి మీ యొక్క కష్టసుఖాలను పంచుకోండి వీలైతే సైకాలజిస్టును సంప్రదించి ప్రతి విషయాన్ని వారికి చెప్పి తగిన సలహాలు సూచనలు తీసుకోవచ్చు.
మీ భావాలను గుర్తించండి ఆత్మహత్య ఆలోచనలను అణచివేయడానికి ప్రయత్నించడం కంటే, వాటిని గుర్తించడం మరియు అంగీకరించడం ముఖ్యం. ఇది ఒక సంక్లిష్టమైన మరియు సవాలుతో కూడుకున్నది కావచ్చు, కానీ దానిని అంగీకరించడం ద్వారా వాటిని ఎదుర్కోవడం ప్రారంభించవచ్చు.
ప్రశాంతంగా ఉంచే వ్యాయామాలు : ధ్యానం లేదా శ్వాస వ్యాయామాలు వంటి శాంతినిచ్చే వ్యాయామాలు మీ మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి సహాయపడతాయి.
క్రమం తప్పకుండా నిద్ర: క్రమం తప్పకుండా సరైన నిద్ర ఉండేలా చూసుకోవడం కూడా మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.
చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోవడంలి: పెద్ద లక్ష్యాలను సాధించడంలో వచ్చే ఒత్తిడిని తగ్గించుకోవడానికి, చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడంపై దృష్టి పెట్టాలి.
లిఒత్తిడి తగ్గించుకోండి : రోజువారీ ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం వ్యాయామం, యోగా, సంగీతం వినడం లేదా మీకు ఇష్టమైన పనులు చేయడం

**వంటివి చేయాలి.**

థెరపీ/కౌన్సెలింగ్ : ఆత్మహత్య ఆలోచనల వెనుక ఉన్న కారణాలను అర్థం చేసుకోవడానికి ఒక సైకాలజిస్ట్ సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం. థెరపిస్ట్ మీతో కలిసి పనిచేసి, ఆ ఆలోచనలను అధిగమించడానికి ఆరోగ్యకరమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతారు.
మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా ఆత్మహత్య ఆలోచనలతో



పోరాడుతుంటే, దయచేసి వెంటనే ఒక నిపుణుడిని సంప్రదించండి. అత్యవసర సహాయం కోసం, మీరు ఈ క్రింది వాటిని సంప్రదించవచ్చు: లి కిరణ్ హెల్ప్లైన్ నంబర్: 1800-599-0019.

**తాజా గణాంకాలు**

ఇతర దేశాలతో పోలిస్తే, భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు అధికంగా ఉన్నాయి.

2022 లో విద్యార్థుల %ంబఱఎఱసవ% మొత్తం %ంబఱఎఱసవ%లో 7.6% ఉండగా, 2021లో అది 8.0%, 2020లో 8.2% ఉంది .

దేశంలో మొత్తం %ంబఱఎఱసవ% 170,924 కాగా, విద్యార్థుల %ంబఱఎఱసవ% సంఖ్య 13,044

**వేగవంతమైన వృద్ధి**

గత పది సంవత్సరాల్లో విద్యార్థుల %ంబఱఎఱసవ% సంఖ్య 6,654 నుంచి 13,044 కి పెరిగింది ఎ ఇది దాదాపు 64% వృద్ధి . వార్షికంగా ఇది 4% వృద్ధి రేటుతో ఉండగా, ఇది జనాభా పెరుగుదల (0.8%) నుంచీ, మొత్తం ఆత్మహత్యలకు (2%) రెండింతలు ఎక్కువ .

**లింగపరమైన తేడాలు**

2021%-%22 మధ్యలో:

విద్యార్థుల %ంబఱఎఱసవ% 6% తగ్గగా, విద్యార్థినుల %ంబఱఎఱసవ% 7% పెరిగింది . ఇటీవల జాతీయస్థాయి ఐఐటి కాలేజీలలో కూడా విద్యార్థులు తీవ్రమైన విద్యా వత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకున్న తీరు యావత్ భారతావనిని విస్మయానికి గురిచేస్తుంది.
లి సుప్రీంకోర్టు కూడా విద్యార్థుల ఆత్మహత్యల పెరుగుదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**సంక్షోభ సమయాల్లో చేయవలసినవి**

ఆత్మహత్య ఆలోచనలు తీవ్రంగా ఉన్నప్పుడు: కత్తులు, పురుగుమందులు, నిద్రమాత్రలు వంటి ప్రమాదకరమైన వస్తువులను అందుబాటులో లేకుండా చేయాలి.
ఒంటరిగా ఉండనివ్వకూడదు: అలాంటి ఆలోచనలు ఉన్న వ్యక్తిని ఒంటరిగా ఉండనివ్వకుండా, వారిని నిరంతరం పర్యవేక్షించాలి.
ఇవి పాటించండి : జీవితం చాలా విలువైనది. ఏ సమస్యకూ ఆత్మహత్య పరిష్కారం కాదు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది, కేవలం దాన్ని కనుగొనడానికి ప్రయత్నించాలి. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఒక్కసారి మాత్రమే మరణిస్తాడు. అయితే వారిని నమ్ముకున్న తల్లిదండ్రులు, భాగస్వాములు, తోబుట్టువులు మాత్రం బతికుండి ప్రతిరోజూ మరణిస్తూనే ఉంటారు. ఆ భయంకరమైన విషయాలను మరచిపోవడానికి చాలా కష్టపడుతుంటారు. కాబట్టి మీరు సూసైడ్ వంటి నిర్ణయాలను తీసుకునేటప్పుడు ఒక్కసారి వారి గురించి ఆలోచించండి.
మీరు ఏదైనా ఎత్తైన ప్రదేశానికి లేదా ఏదైనా కొండను ఎక్కి చూడండి. పెద్ద పెద్ద భవనాలు, చెట్లు ఇతర వస్తువులన్నీ చిన్న చీమల్లాగా కనిపిస్తాయి. మీ సమస్యలు కూడా అంతే.. చాలా చిన్నవి.. అలాంటి వాటిని చూసి అస్సలు భయపడకండి. బతికి సాధించండి.
గొంగళి పురుగుగానే జీవితం ముగుస్తుందని అందరం అనుకుంటే.. చివరాఖరిలో ఒక్క క్షణం అద్భుతం జరుగుతుంది.
అంతే అది అప్పటినుండి అందమైన సీతాకోకచిలుకలాగా మారిపోతుంది. అలా మీ జీవితంలో కూడా ఎప్పుడో ఒకప్పుడు లేదా చివర్లో అయినా ఒక అద్భుత క్షణం రావచ్చు. అలాంటి అవకాశాన్ని వదులుకోకండి.
ఒక్కటే జిందగీ అని ఆ జీవితాన్ని సంతోషంగా ఆస్వాదించాలని, కష్టాలను ఎదుర్కొంటూ మన చుట్టూ ఉన్న వారిని సంతోష పెడుతూ మనం సంతోషంగా ఉంటూ జీవితాన్ని ఆనందంగా గడపాలి.మీకు ఆత్మహత్య ఆలోచనలు ఉన్నట్లయితే, వెంటనే సహాయం కోరండి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వ్యక్తులు కానీ, విద్యార్థులు ఎవరైనా ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచనలు వచ్చినట్లయితే మీరు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ 9391117100, 9440890073 ఫోను నంబర్లలో సంప్రదించి తగు సలహాలు సూచనలు తీసుకోవచ్చు.

## ఆపద్బాంధవుడు సిద్ధార్థ

**భాస్కర్ కుటుంబానికి యువనేత భరోసా**

**కుటుంబ సభ్యులకు రూ.50,000 తక్షణ ఆర్థిక సాయం**

**భాస్కర్ కుమార్తెల ఉన్నత చదువులకు సహకరిస్తాం**

మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 09 (సాక్ష్యం న్యూస్)
నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు, టీవీ-5 రిపోర్టర్ దండ భాస్కర్ (52) కుటుంబానికి బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ బాసటగా నిలిచారు. గత శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందిన సిటీ కేబుల్ భాస్కర్ కుటుంబ సభ్యుల పట్ల యువనేత ఆపద్బాంధవుడయ్యారు. మంగళవారం ఈదులగూడెంలోని భాస్కర్ నివాసానికి నల్లమోతు సిద్ధార్థ వెళ్ళారు. భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.50,000 వేలు ఆర్థిక సాయం



అందజేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచాడు. అంతేగాకుండా, భాస్కర్ కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. భాస్కర్ కుమార్తెల ఉన్నత చదువుల కోసం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సంపూర్ణ సహకారం అందిస్తారని వెల్లడించారు. భాస్కర్ అకాల మరణం తనను ఎంతో బాధించిందన్నారు. మీడియా రంగం భాస్కర్ రూపంలో గొప్ప జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. యువ జర్నలిస్టులు భాస్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా నిలుస్తామని నల్లమోతు సిద్ధార్థ భరోసా ఇచ్చారు.
కార్యక్రమంలో పల్నాటి జానకి రెడ్డి , ప్రశ్యా శ్రీనివాసరెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, రెడబోతు సంతోష్ రెడ్డి, షోయబ్ , పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు, తదితరులు ఉన్నారు.

# తెలుగింటి వెలుగు రేఖ కాళోజి

– జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు – రాములు నేత

జహీరాబాద్, సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థా పకులు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం ఉన్నదో లేదో చూసి నినాదించాలి అని సమాజానికి తెలిపిన ఆధునిక కవి కళోజి నారాయణ రావు. జహీరాబాద్ పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణరావు జన్మదినం వేడుకలలో పాల్గొన్న జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి.రాములు నేత జన్మదినాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళ్ళోజి నారాయణరావు ఒక గొప్ప ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు అని అన్నారు. వాస్తవానికి వారి కవిత్వాలు ఎందరో ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎందరికో జ్ఞానోదయం అయ్యే విధంగా ఉండేవి అన్నారు. వారి కవిత్వాలు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం చూసుకొని నినాదించండి అదేవిధంగా ఒక సిరా చుక్క లక్ష మెదడులను కదిలిస్తుంది ప్రాంతీయ తరుడు మోసం చేస్తే పొలిమేరల దాకా తరిమి వేద్దాం ప్రాంతీయుడు మోసం చేస్తే ప్రాంతం లోనే పాతివేద్దామని తన చిన్న చిన్న కవిత్వాలు ద్వారా సమాజాన్ని ఎంతో చైతన్యం చేసిన ఘనత కళ్ళోజి కి సొంతం అని కలోజి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ సుభాష్ రావు దేశ్ముఖ్ సుధీర్ బండారి శ్రీకాంత్ రెడ్డి బండి మోహన్ రాకేష్ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి

– ఆర్టీసీ ప్రాంగణంలో ఘటన



నర్సాపూర్ సాక్ష్యం న్యూస్ చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి చేసిన ఘటన మంగళవారం నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన కాల్వ గడ్డ యాదమ్మ గండి మైసమ్మలోని వారి బంధువుల ఇంటికి వెళ్లేందుకు నర్సాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సు రాక కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలో గాజులరామారం, మార్కండేయ నగర్'కు చెందిన అల్లి శివలక్ష్మి యాదమ్మ వెంట తీసుకువచ్చిన దుస్తుల బ్యాగును చోరీ చేసేందుకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు సదరు మహిళను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకి అప్పగించారు.

# రాజీమార్గమే రాజమార్గం

– లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

– ఈ నెల13న జాతీయ మెగా లోక్ అదాలత్ – పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్దిపేట, సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ రాజీమార్గమే రాజమార్గమని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. కేసులంటూ కోర్టుల చుట్టూ తిరిగి డబ్బును, సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఈ నెల 13 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు ,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# నేటి తరానికి ఆదర్శం ప్రజాకవి కాళోజీ

– కలెక్టరేట్ కార్యాలయంలో జయంతి వేడుకలు



సిద్దిపేట, సెప్టెంబర్ 09,సాక్ష్యం న్యూస్ తెలంగాణా యాసలో రచనలు చేసి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించిన గొప్ప వ్యక్తి ప్రజాకవి కాళోజీ అని జిల్లా కలెక్టర్ అనురాధ కొనియాడారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హైమావతి హాజరై జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అన్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు








టేక్మాల్ సాక్ష్యం న్యూస్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ శంకరయ్య గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వక్తల ఉపన్యాసాలు విద్యార్థుల ఆట పాటల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యావృత్తి ఉన్నతమైనదని వారు కొనియాడారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సన్మానించడం అనేది మన భారతీయ సాంప్రదాయమని అన్నారు. గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 100% ఉత్తీర్ణత రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు. గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక మార్కులతో పాఠశాలను జిల్లా స్థాయిలో వచ్చే విధంగా మరోసారి కృషి చేయాలని అందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సుజాత మాట్లాడుతూ.. బొడ్మట్ పల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , గ్రామ ప్రజలకు గురువుల పట్ల అభిమానం గౌరవం ఉండడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో గ్రామ ప్రజల సహకారం పాఠశాలపై ఉండాలని వారు కోరారు. ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో మరోసారి 100% రిజల్ట్ తేవడమే కాకుండా జిల్లాస్థాయిలో తేవాలని వారు కోరారు. ఉపాధ్యాయుల కృషికి ప్రతిఫలం దక్కిందని భావించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు శాలువా ,మెమొంటోతో గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాదుర్గం మండల ఎంఈఓ ధనుంజయ గౌడ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, లత , అశోక్, నాగరాణి, దశరథ్, మౌలానా పిఆర్టియు మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు తలారి రాందాస్, గ్రామ పెద్దలు పట్లోళ్ల నర్సప్ప,ముద్దాపురం వీరప్ప, ఘటంగారి ఈశ్వరప్ప, కళాలి నాగరాజుగౌడ్, కోలపల్లి శ్రీనివాస్, కలాలి సంతోష్ గౌడ్, కంకర చెన్నయ్య, కళాలి భూపాల్ గౌడ్, ముద్దాపురం నాగప్ప, దానం పల్లి పోచయ్య, కోలపల్లి అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా

– రెవెన్యూ అధికారులకు క్రమశిక్షణ ఉందా లేదా? – ఓ విలేఖరి ఫోన్ చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు



మనోహరాబాద్, సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ పట్టపగలే అక్రమంగా మట్టిదంద నిర్వహిస్తున్న నిర్వాహకులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. మనోహరాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమశిక్షణ లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం, ఓ విలేకర్ ఫోన్ చేసి తాసిల్దార్ కు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంపిస్తానని చెప్పి కల్లిబల్లి మాటలు చెప్పి తప్పు దోవ పట్టించారు విలేకరిని. పట్టపగలే కూచారం నుంచి రాంగ్ రూట్లో క్లాసిక్ దాబా వద్ద వరకు అక్రమ మట్టి లారీలు నడుస్తున్న పట్టించుకోని అధికారులకు ముడుపులు ఎన్ని ముట్టాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టపగలే జాతీయ రహదారిపై అక్రమ మట్టి దందా నడుస్తుంటే రెవెన్యూ అధికారులు జీతాల కంటే బత్యాలకు ఎక్కువగా ఆశపడి తన వంతు ఉద్యోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కూచారం నుంచి కళ్ళకల్ పుట్టగొడుగుల కంపెనీ వరకు పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా నిర్వహిస్తుంటే భూభారతి మేము బిజీగా ఉన్నామని రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. ఇలా రోజురోజుకు పట్టపగలే అధికారులతో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లుగా అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని పంపిస్తానంటూ మాటలతో నమ్మబలికించి మంగళవారం సాయంత్రం వరకు ఏ ఒక్క టిప్పర్ ను కూడా సీట్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది దళారులను మట్టి మాఫియా తో పాటు ఏర్పరచుకొని పట్టపగలే ఈ మట్టిదందకు తెర తీసినట్లు విశ్వసనీయ సమాచారం. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఇదేమి చోద్దామని పలువురు విమర్శలు వినిపిస్తున్నాయి.

మైనింగ్ ఆర్ఐ వివరణ : మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్డగోలు మట్టి దందాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవని మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. త్వరలోనే స్థానిక తహసిల్దార్ కు పోలీస్ శాఖకు అనుమతులు జారీ చేస్తామని మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ, ప్రజా జ్యోతి తో తెలిపారు.



# రాబోయే ఎన్నికల్లో సత్తా చాటండి

– పీసీసీ అధ్యక్షుడిని కలిసిన సూర్యవర్మ



సిద్దిపేట,సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునే విదంగా కృషి చేయాలని పి.సి.సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు జిల్లా ఆర్.టి.ఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యవర్మ తెలిపారు. పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తిచేసుకున్న [illegible] మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సిద్దిపేట జిల్లా ఆర్టిఏ సభ్యుడు డాక్టర్ సూర్య వర్మ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పార్టీ పరిస్థితిని పి సి సి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారన్నారు. సిద్దిపేట రాజకీయ పరిస్థితుల గురించి ఆరా తీయడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి సిద్దిపేటలో ఎక్కువ పంచాయితీలు కైవసం చేసుకోవాలని పిసిసి అధ్యక్షుడు సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు గరిపల్లి వెంకట్, మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి,డి సి సి ఓ బి సి సెల్ ప్రధాన కార్యదర్శి దిలీప్, నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య లడ్డుకు రికార్డు ధర

– యాభై వేలకు చక్రధర్ యువసేన కైవసం



నంగునూరు,సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ మండల కేంద్రంలో శ్రీ రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రుల్లో భాగంగా జరిగిన లడ్డు వేలం పాట పోటాపోటీగా జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా యాభై వేల రూపాయల రికార్డు ధరకు వేలం జరిగింది. యాభై వేల రూపాయలకు చక్రధర్ గౌడ్ యువసేన కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా యువజన ప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఎలాంటి విఘ్నాలు కలగకూడదని గణపయ్య ను వేడుకున్నట్లు వారు తెలిపారు.

# గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

– కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి – సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్ సెప్టెంబర్ 09 సాక్ష్యం న్యూస్ గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ సిద్దిపేట జిల్లా ఆసుపత్రి లో కాంట్రాక్ట్ వర్కర్ల నియామకం జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులకు సంబంధించి పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ మోసాలకు పాల్పడుతున్నారని రోజువారీగా పేషంట్ వద్ద డబ్బులు వసూలు చేసి సూపర్వైర్లకు వాటాలు ఇస్తున్నారని సమగ్రంగా దర్యాప్తు జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఆరు నెలల కాలంలో జరిగిన హాస్పిటల్ కాంటాక్ట్ కార్మికుల నియామకంలో సూపర్వైజర్ ల ద్వారా పదివేల నుండి 50 వేల వరకు వసూలు చేసి అక్రమాలకు కాంట్రాక్టర్ పాల్పడ్డాడరన్నారు. ప్రతినెల గవర్నమెంట్ జీవో ప్రకారం రూ. 15,600 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం 11000 మాత్రమే ఇస్తున్నారని ఈఎస్ఐపిఎఫ్ కటింగ్ జరిగినా అమలు చేయడం లేదని కార్మికులకు ఖాతా నంబర్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. వివిధ సెక్షన్ లో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న కార్మికులు సూపర్వైజర్లకు రోజువారీగా వాటాలిస్తున్నారని లేనిచో మర్నాడు ఉదయం కార్మికులను వేధింపులకు పాల్పడుతూ పనులకు రానివ్వకుండా చేస్తున్నారని, మహిళలను వేధింపులు పాల్పడుతూ లోబరుచుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు ఆస్పత్రి సిబ్బంది మధ్య ఒప్పందంతో కార్మికుల నియామకాలు అక్రమాలు జరిగాయన్నారు. పోస్టుమార్టం వద్ద సుమారు 3 నుంచి 5000 వరకు చేస్తున్నారని రోజువారి వసూళ్లలో కూడా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నత వర్గాలు కొద్దిమంది డాక్టర్స్ పాత్ర ఉందని తెలిపారు. ఎమర్జెన్సీ లో కూడా పేషెంట్లను హైదరాబాద్ కి తరలిస్తూ మార్గమధ్యంలో ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లడం జరుగుతుందని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రకాల నైపుణ్య డాక్టర్స్ ఉన్న ఆపరేషన్ చేయడం లేదని, వివిధ కారణాలతో వచ్చిన ప్రజలను సౌకర్యాలు లేవు అంటూ ప్రైవేటు ఆసుపత్రులకు ప్రోత్సహించడం జరుగుతుందని, వివిధ రకాల పరీక్షలకు ప్రైవేట్ పలానా ల్యాబ్ లో చూపించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి, సమయపాలన పాటించని అధికారులపై మోసాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.



# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

**అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు**

**ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.**

ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంచైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్వకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం" అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.

## రుచిర పల్లియగురుగేవి చాలా తప్పుడు నిర్ణయాలే..!?

ఆసియా కప్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 09 నుంచి జరుగుతుంది. రాబోయే ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ కోసం ఆసియా క్రికెట్ కౌన్సిల్ మ్యాచ్ రిఫరీల జట్టును ప్రకటించింది. అనుభవజ్ఞులైన మ్యాచ్ రిఫరీలు రిచీ రిచర్డ్‌సన్, ఆండీ పైక్రాఫ్ట్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తారు. ఈ టోర్నమెంట్ యూఏఈలో జరుగుతుంది. ఆసియా కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ సెప్టెంబర్ 14న జరుగుతుంది.అంపైర్ల బృందంలో అనేక దేశాల నుంచి అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారు. భారతదేశం నుంచి వీరేంద్ర శర్మ, రోహన్ పండిట్ అంపైర్లుగా వ్యవహరిస్తారు. శ్రీలంక నుండి రవీంద్ర విమలసిరి, రుచిర పల్లియగురుగే జట్టులో చోటు దక్కించుకున్నారు. వీరితో పాటు, ఆఫ్ఘనిస్తాన్ నుంచి అహ్మద్ పక్తీన్, ఇజాతుల్లా సఫీ, పాకిస్తాన్ నుంచి



ఆసిఫ్ యాకుబ్, ఫైసల్ అఫ్రిది, బంగ్లాదేశ్ నుంచి గాజీ సోహైల్, మసుదుర్ రెహమాన్ కూడా అంపైరింగ్ ప్యానెల్‌లో సభ్యులుగా ఉన్నారు.సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనున్న భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ఆండీ పైక్రాఫ్ట్‌కు మ్యాచ్ రిఫరీగా కీలక బాధ్యత అప్పగించారు. ఈ కీలక మ్యాచ్‌లో, రుచిర పల్లియగురుగే, మసుదుర్ రెహమాన్ ఆన్-ఫీల్డ్ అంపైర్లుగా ఉంటారు. వారు మ్యాచ్ సమయంలో మైదానంలో ప్రతి నిర్ణయాన్ని నిశితంగా గమనించాల్సి ఉంటుంది. రుచిర పల్లియగురుగే గురించి చెప్పాలంటే చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో ప్రసిద్ధి చెందాడు. 2019 వన్డే ప్రపంచ కప్ సమయంలో, ఆస్ట్రేలియా వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. దీని కారణంగా వెస్టిండీస్ జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. గత సంవత్సరం శ్రీలంక వర్సెస్ భారత్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లోనూ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. వీటిని సమీక్ష కారణంగా మార్చవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, ఈ మ్యాచ్‌లో అతని ప్రవేశం ఏ జట్టుకైనా హానికరం అని నిరూపించవచ్చు. చాలా మంది అతన్ని స్టీవ్ బక్నర్ కంటే డేంజరస్‌గా ఉన్నాడంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ ఎల్లప్పుడూ ఆసియా జట్లకు ఒక ముఖ్యమైన వేదిక. ఈసారి ఈ టోర్నమెంట్ 2026 టీ20 ప్రపంచ కప్‌నకు ముందు జట్లకు వారి సన్నాహాలను అంచనా వేయడానికి గొప్ప అవకాశాన్ని ఇస్తుంది. ఆసియా కప్ కోసం టీమిండియా సెప్టెంబర్ 05న దుబాయ్ చేరుకుంది. ఇక్కడ భారత ఆటగాళ్ళు ప్రాక్టీస్ చేస్తున్నారు. సూర్య కెప్టెన్సీలో భారత జట్టు మొదటిసారి టోర్నమెంట్ ఆడబోతోంది.



# ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి టీమిండియా

- గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు
- తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా?
- కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!?
- ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు



ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురుకానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ - యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. "అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే" అని మోర్కెల్ అన్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది.

### టీమిండియా జట్టు అంచనా

అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి,

# మేము కేవలం క్రీడాకారులం

- **సంఘటనపై ఎలా స్పందించాలో తెలియలేదు**
- **ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసింది**
- **అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు**
- **బెంగళూరు విషాదంపై దినేష్ కార్తీక్ స్పందన**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్‌సీబీ ఫ్రాంఛైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్‌సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు. ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ



ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఆటగాళ్లు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. "మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను" అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. "ఆర్‌సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఆ తల్లిదండ్రులు, కుటుంబాలు ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో నేను ఊహించలేను. వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయగలమని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్‌సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్‌సీబీ కేర్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లోనే దినేష్ కార్తీక్ మొదటిసారిగా స్పందించి, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

ఆర్‌సీబీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, అభిమానుల భద్రత కోసం ఒక మానిఫెస్టోను ప్రకటించింది:

1. ఆర్థిక సహాయానికి మించిన మద్దతు: బాధిత కుటుంబాలకు వేగంగా, పారదర్శకంగా సహాయం అందిస్తుంది.
2. సురక్షితమైన వాతావరణం కల్పించడం: స్టేడియం అధికారులు, క్రీడా సంస్థలు, లీగ్ భాగస్వాములతో కలిసి గ్రూప్ నిర్వహణ ప్రోటోకాల్‌లను రూపొందిస్తుంది.
3. కమ్యూనిటీలకు అవకాశాలు కల్పించడం: గ్రామీణ కర్ణాటకలోని సిద్ధి కమ్యూనిటీతో ప్రారంభమైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుంది.
4. స్వతంత్ర పరిశోధన, సేఫ్టీ పై పెట్టుబడి: ఫ్యాన్-సేఫ్టీ ఆడిట్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, మైదానంలో పనిచేసే సిబ్బందికి గ్రూప్ మెయింటెనెన్స్, అత్యవసర ప్రతిస్పందనపై ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తుంది.
5. అభిమానుల జ్ఞాపకాలను శాశ్వతం చేయడం: బెంగళూరులో ఆర్‌సీబీ అత్యంత గొప్ప అభిమానుల పేర్లు, కథలు, స్ఫూర్తిని గౌరవించడానికి ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తుంది.
6. క్రీడల ద్వారా భవిష్యత్తును నిర్మించడం: జట్టుపై విశ్వాసం కేవలం స్టాండ్స్‌కే పరిమితం కాకుండా, స్టేడియంలో ఉద్యోగాలు కల్పించడం, స్థానిక ప్రతిభను పోషించడం, భవిష్యత్ క్రీడా నిపుణులకు మద్దతు ఇస్తుంది.

ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నానని అన్నారు.

# మిరాయ్' ఎక్స్ట్రార్డినరీ ఫాంటసీ విజువల్ వండర్

## గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉంటుంది

### ఫ్యామిలీస్ పిల్లలు అందరూ చూడాలన్న ఉద్దేశ్యంతో టికెట్ రేట్లు పెంచలేదు: నిర్మాత టిజి విశ్వప్రసాద్

**సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**మిరాయ్ మీకు ప్రొఫెషనల్ గా ఎలాంటి సాటిస్ఫాక్షన్ ఇచ్చింది?**

–నేను 2017 లో ఇండస్ట్రీలోకి వచ్చాను. 2018 నుంచి సినిమాలు రిలీజ్ అయ్యాయి. ప్రతి ఏడాది మాకు మంచి సక్సెస్ లు ఉంటాయి. కానీ 2024 డిసప్పాయింట్ చేసింది, ఇప్పుడు మిరాయ్‌తో కం బ్యాక్ ఇస్తామని పూర్తి కాన్ఫిడెన్స్ ఉంది.

–మిరాయ్ మార్కెట్ లెక్కలు వేసుకోకుండా ఒక ఎక్స్‌ట్రార్డినరీ సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే చేశాం. ఈ సినిమా స్టార్ట్ చేసినప్పటికీ తేజ హనుమాన్ ఇంకా రాలేదు. మేము ప్రోడక్ట్ ని బిలీవ్ చేసాము. ఇందులో దాదాపు ఒక పది లార్జర్ ఎపిసోడ్లు ఉంటాయి. మంచి కథ, మంచి మ్యూజిక్, గ్రేట్ లొకేషన్స్, అద్భుతమైన గ్రాఫిక్స్ వర్క్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది.

**ఈ కథ మీరు చేయడానికి కారణం?**

–నాకు చిన్నప్పుడు చందమామ కథలు, అమరచిత్ర కథలు అంటే చాలా ఇష్టం. ఆ కథలన్నీ కూడా మన రామాయణ మహాభారత ఇతిహాసాలకి కనెక్ట్ గా ఉంటాయి. మిరాయ్ కూడా అద్భుతమైన ఫాంటసీ అడ్వెంచర్. చరిత్రతో పాటు ఫిక్షన్ కూడా బ్లెండ్ అయి ఉంది.

–కార్తీక్ కథ చెప్పగానే చాలా నచ్చింది. అశోకుడు మొత్తం జ్ఞానాన్ని 9 పుస్తకాల్లో నిక్షిప్తం చేశాడు. అందులో వాటి రక్షణ ఎనిమిది మంది యోధులకు ఇస్తాడు. ఒక పుస్తకం మాత్రం ఒక ఆశ్రమానికి ఇస్తాడు. ఆ పుస్తకాల ప్రాధాన్యత ఏమిటి? వాటి గురించి హీరో, విలన్ ఎలాంటి పోరాటం చేశారనే అద్భుతంగా వుంటుంది.

–తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. థాయిలాండ్ లో యాక్షన్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అలాగే మనోజ్ గారు పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. చాలా అనుభవం వున్న నటీనటులు ఇందులో చాలా ముఖ్యమైన పాత్రలు పోషించారు.

–మిరాయి ఒక తల్లి సంకల్పంతో ముడిపడిన కథ, ఆ సంకల్పం ఏమిటనే తెరపై అద్భుతంగా వచ్చింది.

**– కార్తీక్ బ్రిలియంట్ సినిమాటోగ్రాఫర్. తనకి లోకేషన్ లో ఏం కావాలి?**

సెట్లో ఏం ఉండాలి, ఏవి గ్రాఫిక్స్ లో



ఉండాలనే ఫుల్ క్లారిటీ ఉంది. ఈ సినిమాలో లోకేషన్స్, గ్రాఫిక్స్ ఆడియన్స్ కి చాలా కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి.

**ఫాంటసీలో బిలవబులిటీ చాలా ముఖ్యం కదా.. ఇందులో ఎలా కనెక్ట్ చేశారు?**

–ఈ సినిమాలో ప్రతి ఎలిమెంటు, క్యారెక్టర్ కి ఒక పర్పస్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎస్టాబ్లిష్మెంట్ నేచురల్ గా వుంటుంది. ప్రతి సీక్వెన్స్ కి చాలా అద్భుతమైన కనెక్షన్ ఉంటుంది. డైరెక్టర్ కార్తీక్ ఫాంటసీ స్టోరీ టెల్లింగ్, మంచి కనెక్షన్ తో సినిమాని తీశాడు.

**కరణ్ జోహార్ గారు ఈ సినిమాని నార్త్ లో రిలీజ్ చేయడం ఎలా అనిపించింది?**

–కరణ్ జోహార్ సినిమా కంటెంట్ ని చూశారు. వాళ్లకు చాలా నచ్చింది. ఆయన నార్త్ లో రిలీజ్ చేయడం మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

–శ్లోకతో కలసి యూఎస్ లో రిలీజ్ చేస్తున్నాము. కర్ణాటకలో హోంబాలే, కేరళలో గోకులం తమిళనాడులో ఏ జి ఎస్ రిలీజ్ చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రైమ్ డిస్ట్రిబ్యూటర్స్ సినిమాని చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు.

–మిరాయ్ కంటెంట్ కి అన్ని వైపుల నుంచి చాలా పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. రిలీజ్ కి ముందు సినిమాని చాలా గొప్పగా యాక్సెప్ట్ చేశారు.

**విఎఫ్ఎక్స్ ఇన్ హౌస్ లో చేశారు కదా.. అలా చేయడం వల్ల అడ్వాంటేజ్ ఏమిటి?**

కంట్రోల్ ఉంటుంది. గ్రాఫిక్స్ బయటికి ఇస్తే చాలా ఇష్యూస్ ఉంటాయి. చివరికి వాళ్ళు ఇచ్చిందే తీసుకోవాలి. మనం ఇన్ హౌస్ చేస్తే మనకి కంట్రోల్ దొరుకుతుంది.

**ప్రీమియర్స్ వేసే ఆలోచన ఉందా?**

–డిస్ట్రిబ్యూటర్స్ తో మాట్లాడాలి. ఈ సినిమా స్కేల్, సైజ్ కి టికెట్స్ రేట్స్ ఎక్కువగా తీసుకోవచ్చు. ఈ సినిమా చూస్తే మీకు 300 కోట్లు ఖర్చు చేసిన సినిమా అనిపిస్తుంది. కానీ మేము టికెట్ రేట్స్ పెంచాలని అనుకోవడం లేదు. జనరల్ గా ఉండే టికెట్ ధరలో పెట్టాం. ఈ సినిమాని ఎంతమంది చూశారు అనే దాని మీదే మా దృష్టి ఉంది. ఫ్యామిలీస్ పిల్లలు కలిసి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాము.

**ఈ సినిమాకి మీరు చాలా ఇన్వాల్వ్ చేసినట్టుగా అనిపిస్తోంది?**

–నేను డీప్ గా ఇన్వాల్వ్ అయిన చేసిన సినిమా ఇదే. బిగ్ కాన్వాస్ ఉన్న సినిమా ఇది. గత ఏడాదిన్నరగా ఈ సినిమాతోనే ఇంకా ఎక్కువగా ట్రావెల్ అవుతున్నాను. బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది.

**సినిమా కోసం మీరు ఫేస్ చేసిన ఛాలెంజ్ ఏమిటి?**

–చాలా కాంప్లెక్స్ గా అనిపించిన ఒక సీక్వెన్స్ ఉంది. ఇందులో ఒక సంపాతి అనే పక్షి ఉంటుంది. దీనికోసం ఒక చాలా పెద్ద ఫ్లోర్ ఉన్న సెట్ కావాల్సి వచ్చింది. రాజాసాబ్ వన్ అఫ్ ది లార్జెస్ట్ ఫిలిం షూటింగ్ ఫ్లోర్. మిరాయ్ కోసం చేసిన సీక్వెన్స్ సెకండ్ లార్జెస్ట్ ఫ్లోర్. 30000 స్క్వేర్ ఫీట్ లో ఉంటుంది. అందులో ఒక సెట్ వేసాం. ఆ పక్షిని యానిమాట్రిక్స్ టెక్నాలజీతో చేయడం జరిగింది. ఇది చాలా కాంప్లెక్స్ వర్క్. పక్షితో ఇంతలా హ్యూమన్ ఇంటరాక్షన్ వున్న సినిమా ఇప్పటికీ రాలేదని భావిస్తున్నాను.

**ట్రైలర్ లో లార్డ్ శ్రీరామ కనిపించడం చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది?**

–ఈ సినిమాలో ప్రతి ఎలిమెంట్ కి మంచి కనెక్షన్ వుంటుంది. శ్రీరాముల వారు కనిపించడానికి మంచి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉంటుంది. అది థియేటర్స్ లో చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**రాజాసాబ్ గురించి?**

–రాజాసాబ్ జనవరి 9న వస్తుంది. కాంతార2 తో ట్రైలర్ రిలీజ్ చేస్తున్నాం. ప్రభాస్ గారికి బర్త్ డే కి ఫస్ట్ సింగిల్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నాం.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

తెలుసు కదా నెక్స్ట్ మంత్ వస్తుంది. తర్వాత మోగ్లీ ఉంటుంది. లావణ్య త్రిపాఠి గారితో ఒక థ్రిల్లర్ చేస్తున్నాం, సునీల్ గారితో కూడా ఒక సినిమా చేస్తున్నాం. అవి కూడా ఈ ఏడాదిలోనే వస్తాయి. గూడచారి2, గరివిడి లక్ష్మి, అలాగే కన్నడలో కొన్ని సినిమాలు చేస్తున్నాం. దాదాపు 12 సినిమాలు 2026– 2027 మధ్య మా సంస్థ నుంచి విడుదలవుతాయి.

# కనకరత్నమ్మ లాంటి తల్లి కడుపున పుట్టడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి కనకరత్నమ్మ దశదిన కర్మను సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో పాటుగా రామ్ చరణ్, సాయి ధరమ్ తేజ్ ఇలా మెగా హీరోలంతా అల్లు కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ తన తల్లి గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. పరిపూర్ణమైన జీవితాన్ని గడిపిన అల్లు కనకరత్నమ్మ గురించి ఆయన ఇంకేం చెప్పారంటే..

'మా అమ్మ గారు ఇహలోకాల్ని వదిలి పరలోకాలకు ప్రయాణించే మొదటి రోజుని సంతోషంగా నిర్వహించాం. మా అమ్మ గారి 11వ రోజుని సెలెబ్రేట్ చేశాం. అలా ఎందుకు సెలెబ్రేట్ చేశామన్న వివరణ అందరికీ ఇవ్వాలని అనిపించింది. మా తల్లి గారు చనిపోయినప్పుడు మా ఫ్యామిలీ మెంబర్స్ అంతా కూడా కొంత బాధపడ్డాం. మా తల్లి మా నుంచి విడిపోయిందని బాధపడ్డాం కానీ ఓ రెండు గంటల తరువాత దాన్నుంచి బయటకు వచ్చాం. మా తల్లిని సంతోషంగా సాగనంపాలని నిర్ణయించుకున్నాం. నాకు తెలిసి ఇటువంటి ఈ 94 ఏళ్ల సుదీర్ఘమైన జీవితం ఎవ్వరికీ కలిగి ఉండకపోవచ్చు. వెయ్యి చిత్రాలకు పైగా నటించిన అల్లు రామలింగయ్య భార్యగా జీవితాన్ని సాగించారు. ఆమె కన్నవారిలో నేను ఉన్నాను. నా గురించి పెద్దగా చెప్పుకోవాల్సిన పని లేదు. మెగాస్టార్, గొప్ప మానవతావాది లాంటి చిరంజీవి గారిని అల్లుడిలా పొందారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అల్లు అర్జున్, రామ్ చరణ్, అల్లు శిరీష్, అల్లు వెంకటేష్ వంటి మనవళ్లను చూశారు.

వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ఇలా మా కుటుంబంలో ఎంతో మంది స్టార్స్ ఉన్నారు. వారందరినీ మా అమ్మ చూస్తూ సంతోషించేవారు. 12 మంది



ముని మనవళ్లు, మనవరాళ్లతో సంతోషంగా గడిపేవారు. ఆమె తుది ప్రయాణంలో ఇలా ముని మనవళ్లు, ముని మనవరాల్లు పాల్గొన్నారు. ఇలాంటి జీవితం కోట్లలో, పది కోట్లలో ఒక్కరికి వస్తుంది. అలాంటి వ్యక్తి చివరి ప్రయాణాన్ని దు:ఖంతో కాకుండా సంతోషంగా, సంతృప్తిపరంగా వీడ్కోలు ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నాం.

పదహారేళ్ల బాలిక రాట్నం ఉడుకుతుంటే.. యువకుడైన రామలింగయ్య చూసి ఇష్టపడ్డారు. అలా వారిద్దరి ప్రయాణం మొదలైంది. మా నాన్న హార్డ్ కోర్ కమ్యూనిస్టు. మా నాన్నగారు అర్ధరాత్రి సహచరులతో వచ్చినా సరే మా అమ్మ గారు వండి పెట్టేవారు. నేను మా అమ్మ కడుపులో ఉండగా మా నాన్న గారిని కడలూరు జైల్లో పెట్టారు. స్వతంత్ర్య పోరాటం, కమ్యూనిస్టుగా ఉండటం, జైలుకు వెళ్లడం వంటివి జరుగుతుండేవి. ఆ తరువాత ప్రజా నాట్యమండలిలో చేరడం, గరికపాటి రాజారావు గారు 'పుట్టిల్లు' చిత్రంలో మా నాన్న గారికి అవకాశం ఇచ్చారు. అయితే ఆ తరువాత ఎక్కువ అవకాశాలేవీ రాలేదు.

ఆ సమయంలో కుటుంబ పోషణ కష్టంగా ఉండేదని మా అమ్మ గారు చెబుతుండేవారు. 'మూగ మనసులు' తరువాత స్టార్డం వచ్చింది. అలాంటి ప్రయాణం సాగించిన వ్యక్తి జీవితాన్ని వివరంగా చెప్పాలని అనుకుంటున్నాను. నా పెళ్లి అయిన తరువాత ఓ పాతికేళ్ల వరకు మేమంతా కలిసి ఉన్నాం. నా సతీమణి నిర్మల మా కుటుంబాన్ని ఎంతో చక్కగా చూసుకునేవారు. మేం ఇక్కడ హైదరాబాద్‌కు వచ్చాం. కానీ మా నాన్న గారు మాత్రం చెన్నైలోనే ఉన్నారు. ఇక్కడ సొంతిల్లు ఉంటేనే వస్తాను అని మా నాన్న గారు అన్నారు. అప్పుడు నేను అద్దె ఇంట్లో ఉంటున్నా సరే.. ఆయన కోసం ఓ ఇల్లు కట్టి ఆయన్ను ఇక్కడకు తీసుకు వచ్చాను. అల్లు అర్జున్ 'ఆర్య' సక్సెస్ చూసిన తరువాతే మా నాన్న గారు చనిపోయారు. అంటే మనవడి సక్సెస్ చూసిన తరువాత ఆయన చనిపోయారు. నాన్న గారు చనిపోయిన తరువాత కూడా మా తల్లి ఒంటరిగానే ఉంటూ వచ్చారు. మా తల్లి కోసం డాక్టరైన మా చెల్లి వసంత లక్ష్మి, అక్కని కూడా పక్క ఇంట్లోనే పెట్టాను.

ఆ తరువాత మా అక్క గారు చనిపోయారు. ఒంటరిగా ఉంటే మా అమ్మకు ఇబ్బంది అవుతుందని రోజూ నేను వెళ్తుండేవాడిని. ఆ తరువాత మా చెల్లి వసంత లక్ష్మీ ఇంట్లోకి మా అమ్మను తీసుకు వచ్చాను. మా బంధువు కాకపోయినా.. కూతురి కన్నా ఎక్కువగా ప్రేమించి, దగ్గరుండి చూసుకున్న టేక్ కేర్ లక్ష్మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఆమెకు ఎంత డబ్బు ఇచ్చినా కూడా రుణం తీరేది కాదు. పక్కింట్లోనే ఉండి డాక్టర్ వెంకటేశ్వరరావు నిరంతరం పర్యవేక్షిస్తుండే వారు. విద్య మాధురి భర్త డా. సాయి ప్రవీణ్ ఎప్పుడూ అందుబాటులో ఉండేవారు. అపోలో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మా అమ్మ ఆరోగ్య విషయంలో నా మిత్రుడు గోపీచంద్ ఎప్పుడూ సలహాలు ఇస్తుండేవాడు. మా అమ్మని ఐసీయూలో పెట్టొద్దు, ఆర్టిఫీషియల్ ఆక్సిజన్ ఇవ్వొద్దు అని.. ఇంటికే ఐసీయూనే పట్టుకొచ్చాం. మా అమ్మని నిరంతరం శివ పార్వతి, క్రాంతి, నిషా అనే నర్సులు జాగ్రత్తగా చూసుకుంటూ ఉండేవారు. ఆమెను ఇంత మంది కలిసి ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాం. అందుకే మా అమ్మ వీడ్కోలు ప్రయాణాన్ని ఎంతో సంతోషంగా, సంతృప్తికరంగా జరిపాం. ఆమె ఏ లోకాల్లో ఉన్నా మా అందరినీ మనస్ఫూర్తిగా దీవిస్తుంటారని నమ్ముతున్నాను.

కళ్యాణ్ బాబు సినిమాల్లోకి రాకముందు.. మా అమ్మ గారు కళ్యాణీ అని పిలుస్తుండేవారు. నువ్వు బాగున్నావ్.. అందంగా ఉన్నావ్.. సినిమాల్లో నటించొచ్చు కదా? అని ఆమె చెబుతుండేవారు. కళ్యాణ్ చక్కగా ఉన్నాడు.. సినిమా తీయొచ్చు కదా? అని నాతో కూడా మా అమ్మ గారు చెబుతుండేవారు. చిరంజీవి గారు ఎంత మెగాస్టార్ అయినా కూడా కుటుంబ సభ్యుల వద్ద ఎలా ఉంటారో అందరికీ తెలిసిందే.

చివరి క్షణాల్లో మా అమ్మ సీరియస్‌గా ఉంటే ఓ సారి చిరంజీవి గారు వచ్చారు. ఆమె సంతోషంతో కళ్లు తెరిచి.. ఏదో చెప్పాలని ప్రయత్నించారు. అంతలా ఆమెకు చిరంజీవి గారంటే ఇష్టం. చిరంజీవి గారికి కూడా మా అమ్మ గారంటే చాలా ఇష్టం. ఒకరినొకరు ఎప్పుడూ ఎంతో ప్రేమగా హత్తుకుంటూ ఉంటారు. ఇలా మా కుటుంబంలో ప్రతీ ఒక్కరితోనూ ఆమెకు ఎంతో అనుబంధం, ప్రేమ ఉంది. అలాంటి గొప్ప తల్లి కడుపున పుట్టడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను' అని అన్నారు.

**సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ మెలోడీ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్, దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ**

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K–ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్



దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K–ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు " K–ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ చేశారు. ఈ పాటను చైతన్య భరద్వాజ్ క్లాసీ ట్యూన్ తో కంపోజ్ చేయగా, కపిల్ కపిలన్ అందంగా పాడారు, భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. 'కలలే కలలే' పాట ఎలా ఉందో చూస్తే – ' కలలే కలలే కనులకు నువు కనబడి కలలే, కథలే మొదలే వివరములే తెలియాలే, నా గుండెకేదో కబురే నీ వల్లే అందిందే, నీ చుట్టు చుట్టు తిరిగేలా చేసిందే, నాతోటి ఉండే మనసే నా మాటే వినకుందే, నీతోటి జట్టే కడుతోందే కడుతోందే, అందాల మాయ కళ్లే కాదా, ఊసులేవో నాలో పూసగుచ్చేలా నన్నే అద్దంలో చూస్తుంటే నిన్నే చూపిస్తోందే, రోజంతా అద్దంతో ఇబ్బందే, యే నీ గుండె నాలోనే అందంగా దాక్కుందే, నాక్కొంచెం చోటైనా లేకుందే..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

# మంచు లక్ష్మి 'దక్ష' ట్రైలర్ పై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు

## సెప్టెంబర్ 19న సినిమా విడుదల

**మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష - ది డెడ్లీ కాన్సిరసీ' (Daksha – The Deadly Conspiracy). ఇందులో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఇందులో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు.**



ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, సెన్సార్ బోర్డ్ నుంచి U/A సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసి, చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తన ట్వీట్‌లో.. ''నా మిత్రురాలు, ఆప్తురాలైన లక్ష్మీ మంచుకి, ఆమె తదుపరి చిత్రం #దక్ష (Daksha)కు శుభాకాంక్షలు. మీకు ఆత్మీయమైన నా ప్రేమను తెలియజేస్తున్నాను. మీరు, మోహన్ బాబు గారు కలిసి తెరపై కనిపించడం చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వంశీ కృష్ణ మల్లా @itsMVKrishna మరియు చిత్ర బృందానికి శుభాకాంక్షలు'' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు వంశీ కృష్ణ మల్లా మాట్లాడుతూ.. ''ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సార్‌కు థ్యాంక్స్. ఆయనకు ట్రైలర్ నచ్చినందుకు చాలా చాలా హ్యాపీగా ఉంది. థ్యాంక్యూ సో మచ్ సార్. దుబాయ్‌లో జరిగిన 'సైమా–2025' వేడుకల్లోనూ ట్రైలర్‌ను ప్రదర్శించగా, అక్కడ కూడా అందరికీ నచ్చింది. ఈ సినిమాపై ఎంతో నమ్మకంతో ఉన్నాం. మా సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచు లక్ష్మి గారు ఇప్పటి వరకు చేయని అద్భుతమైన పాత్రని ఇందులో చేశారు. అలాగే మోహన్ బాబుగారిని, మంచు లక్ష్మి గారిని ఏకకాలంలో డైరెక్ట్ చేసే అవకాశం వచ్చినందుకు చాలా హ్యాపీ. సినిమా చాలా బాగా వచ్చింది. సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. అందరూ ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను..'' అని అన్నారు.

# ఈ ఘనత నా ఒక్కడిదే కాదు

## మన టాలీవుడ్ లో ప్రతి ఒక్కరిది!! ..ఈ పుట్టినరోజు నాకు చాలా ప్రత్యేకం

## నిర్మాతగా డబుల్ సెంచరీ .. సాధించడం నా జీవితాశయం

## వరల్డ్ రికార్డ్ హోల్డింగ్ ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ

అత్యధిక భాషల్లో సినిమాలు నిర్మించిన వ్యక్తిగా డా: డి.రామానా



యుడు చరిత్రకెక్కితే... ఒకేరోజు 15 చిత్రాలు ప్రారంభించిన నిర్మాతగా ప్రపంచ రికార్డు సాధించారు భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ. అంతేకాదు ఈ 15 సినిమాలు ఏడాది వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే స్థిర సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ శతాధిక చిత్ర నిర్మాత తన పుట్టిన రోజు (సెప్టెంబర్ 10) సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు!!

తన వల్ల తెలుగు సినిమాకి ఓ గొప్ప గౌరవం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని తుమ్మలపల్లి పేర్కొన్నారు. అయితే ఈ ఘనత తన ఒక్కడిదే కాదని, తన వెన్నంటి ఉన్న వందలాది మందికి కూడా చెందుతుందని తెలిపారు. 15 సినిమాల్లో "యండమూరి కథలు, కె.పి.హెచ్.బి. కాలనీలో, మా నాన్న హీర, మహానాగ" చిత్రాల రెగ్యులర్ షూటింగ్ మొదలైందని, మిగతా చిత్రాలు ప్రి–ప్రొడక్షన్ జరుపుకుంటున్నాయని రామసత్యనారాయణ వివరించారు. ఇదే ఏడాదిలో ఒక ప్రముఖ దర్శకుడితో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించేందుకు సైతం సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పిన ఈ బహుముఖ ప్రతిభాశాలి... ఇండస్ట్రీకి వచ్చి ఇరవై ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుపుకుంటున్న ఈ పుట్టినరోజు తనకు చాలా ప్రత్యేకమని పేర్కొన్నారు!!

తొలినాళ్లలో పలు చేదు అనుభవాలు ఎదుర్కొన్న తనకు... ఇండస్ట్రీ ఇంత మంచి స్థానాన్ని, స్థాయిని ఇస్తుందని కలలో కూడా ఊహించలేదని, ఇందుకు తన కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని వెల్లడిస్తూ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. నిర్మాతగా 200 చిత్రాలు పూర్తి చేయాలన్నదే తన జీవితాశయమని ఈ సందర్భంగా తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రకటించారు!!


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756